క్లుప్తంగా

విశ్రాంత ఉద్యోగుల సమావేశం నేడు

నెల్లూరు సిటీ: ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని నగరంలోని టౌన్‌హాల్లో శుక్రవారం సాయంత్రం నిర్వహించనున్నామని అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి వెంకయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ అంశాలపై చర్చించనున్నామని, సభ్యులు హాజరు కావాలని కోరారు.

ఫుట్‌బాల్ టోర్నీ విజేత విశాఖ

ముత్తుకూరు: ముత్తుకూరుకు సమీపంలోని గోపాలపురం అదానీ వరల్డ్ స్కూల్‌లో ఈ నెల 16వ తేదీన మొదలైన 2023–24 సీబీఎస్‌ఈ క్లస్టర్–7 అండర్–19 జోనల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ ఫైనల్స్ గురువారం ముగిశాయి. విశాఖపట్నం నేవీ చిల్డ్రన్ స్కూల్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. రాజమండ్రి శ్రీసత్యసాయి గురుకుల్ ద్వితీయ స్థానంలో నిలిచింది. ఆర్‌కే పురం ఆర్మీ పబ్లిక్ స్కూల్ తృతీయ స్థానం సాధించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 1,000 మందికిపైగా విద్యార్థులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారు. విజేతలకు ఆదాని కృష్ణపట్నం పోర్టు అడ్మిన్ హెడ్ గణేష్‌శర్మ, జిందాల్ పవర్‌ప్లాంట్ హెడ్ శ్రీనివాసరావులు ట్రోఫీలు అందజేశారు. పోర్టు హెచ్‌ఆర్ హెడ్ విల్సన్, పోర్టు సెక్యూరిటీ హెడ్ వెంకటేష్ భాస్కర్, రామానంద్ యాదవ్ పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యం

కొడవలూరు : ప్రభుత్వం అన్నిరంగాల్లో మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో 'గ్రామ అధికార పునరుద్ధరణ కార్యక్రమం'పై పొదుపు సంఘాలకు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. అనంతరం డీపీఎం కామాక్షి మాట్లాడుతూ కుటుంబాల అభివృద్ధికి వెన్నుదున్నుగా నిలిచే మహిళలు గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంఈఓ జి.వసంత కుమారి, ఏఓ లక్ష్మి, ఏపీఎం ఎస్.రుక్మిణి, సంఘమిత్ర అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ, సీసీలు కె.ఉదయ్‌కుమార్, శ్రీదేవి, శోభ, మమత, సుకన్య పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి

పొదలకూరు : ప్రతి పౌరుడు దేశభక్తిని పెంపొందించుకోవాలని, ఇందుకోసం మేరీ మిట్టి–మేరీ దేశ్(నా మట్టి–నా దేశం) కార్యక్రమం ఉపయోగపడుతుందని జిల్లా యువకేంద్రం అధికారి మహేంద్రరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో గురవారం నా మట్టి–నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల నుంచి వచ్చిన మట్టితో మొక్కలు నాటి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్మీలో పనిచేసి తోడేరు పంచాయతీ సెక్రటరీగా చేస్తున్న మాధవయ్యను వైస్ ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి సన్మానించారు. మహిళా పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఎంపీడీఓ నగేష్‌కుమారి, వైస్ ఎంపీపీ సోమా అరుణ, ఎంపీటీసీ సభ్యులు షాకీరా బేగం, జి.లక్ష్మీకల్యాణి, జి.శ్రీనివాసులు, కె.రామిరెడ్డి, సర్పంచ్ చిట్టెమ్మ, ఈఓపీఆర్డీ నరసింహారెడ్డి, నాయకులు అంజాద్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కోవూరు : మండల కేంద్రంలోని కోనమ్మతోటలో బుధవారం జరిగిన అగ్నిప్రమాదంలో సజ్జా రాజేశ్వరి అనే వృద్ధురాలు మృతిచెందగా, ఈ విషయం తెలుసుకున్న కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్టు ద్వారా ఆమె కుటుంబానికి రూ.25 వేలు అందిస్తానని ప్రకటించారు. ఈ మేరకు కోవూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో రాజేశ్వరి కుమారుడు ఆనంద్‌కు ఆ నగదును అందజేశారు. నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఎంపీపీ టి.పార్వతి, జెడ్పీటీసీ శ్రీలత ఉన్నారు.

ఉచిత వైద్యసేవలు

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : జొన్నవాడలోని మల్లికార్జున సమేత కామాక్షితాయి ఆలయంలో గురువారం నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. భక్తులకు బీపీ, షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మీసుబ్రహ్మణ్యం నాయుడు, ఈఓ గిరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అనాథాశ్రమం ప్రారంభం

బుచ్చిరెడ్డిపాళెం రూరల్ : మండలంలోని రేబాల పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఆశా దీప్ అనాథాశ్రమాన్ని సర్పంచ్ భాగ్యలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనాథలు, వృద్ధుల కోసం ఇలాంటి ఆశ్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆశ్రమ నిర్వాహకుడు బత్తల శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం

కోవూరు : ఇందుకూరుపేట వ్యవసాయశాఖ ఏడీ రాజ్‌కుమార్ ఉత్తమ క్షేత్ర విస్తరణాధికారిగా ఎంపికై హైదరాబాద్‌లో అవార్డు అందుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన్ను కోవూరులో డీసీఏబీ చైర్మన్ దొడ్లంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి సన్మానించారు.


సంతానలక్ష్మిగా ఆదిలక్ష్మి


గరుడ వాహనంపై వెంకటేశ్వరుడి విహారం


గాయత్రిదేవిగా కన్యకాపరమేశ్వరి


మహాలక్ష్మికి రూ.30 లక్షల కరెన్సీతో ధనలక్ష్మి అలంకారం


వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో..

దీవించవమ్మా.. జగన్మాత

నెల్లూరు(బృందావనం): శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారు విశేషాలంకారాల్లో దర్శనమిస్తున్నారు. జగజ్జనని దర్శనార్థం తరలివస్తున్న భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి.

- నగరంలోని రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. ప్రత్యేక పుష్పాలంకారంలో కొలువుదీరారు. ఉభయకర్తలుగా ద్వారకానాథ్‌రెడ్డి, కొలపర్తి వెంకటరమేష్‌కుమార్, సువర్ణలక్ష్మి, కొమ్మన తిరుమలేశ్వరరెడ్డి, లక్ష్మీశిరీష వ్యవహరించారు.
- నవాబుపేటలోని భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు గాయత్రిదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కృష్ణప్రసాద్ దంపతులు వ్యవహరించారు.
- సింహపురి గ్రామదేవత ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు సరస్వతిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కందుకూరు రాజా ఆచారి, లక్ష్మి దంపతులు వ్యవహరించారు. అమ్మవారికి అభిషేకం, పూలంగిసేవ, పల్లకిసేవ, లక్ష కుంకుమార్చన, చండీయాగాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా నారపరెడ్డి లక్ష్మీప్రసన్న, రోహిత్, సంతోష్, కట్టంరెడ్డి ప్రతాప్‌రెడ్డి, సుమన, కుప్పాల సురేష్ బాబు, లక్ష్మీప్రసన్న, భావన వ్యవహరించారు.
- మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారు రాజరాజేశ్వరిగా దర్శనమిచ్చారు. నవావరణ పూజ, పుష్పాలంకారం, చండీహోమాన్ని నిర్వహించారు. ఉభయకర్తలుగా మాకం రమేష్, పద్మజ, సోంపల్లి చంద్రయ్య, దేవసేన దంపతులు వ్యవహరించారు.
- మూలాపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు లలితగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా అశ్వత్థనారాయణ దంపతులు వ్యవహరించారు.
- స్టోన్‌హౌస్‌పేటలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారు గాయత్రిగా దర్శనమిచ్చారు. మూలవర్లు ముత్యాలచీర అలంకారంలో దర్శనమిచ్చారు. పూలంగిసేవను కనులపండువగా నిర్వహించారు. ఉభయకర్తలుగా ఏల్చూరు శ్రీనివాసరావు, లక్ష్మీకుమారి దంపతులు వ్యవహరించారు.


గజలక్ష్మిగా దర్శనమిస్తున్న రాజరాజేశ్వరి

- సీఏఎం హైస్కూల్ రోడ్డులోని ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా పాలపర్తి సద్గురుమూర్తి, వరలక్ష్మి దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని ద్రౌపదీదేవి సమేత కృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానంలో అమ్మవారు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా మైపాటి గున్నయ్య, పెంచలమ్మ, వెంకటప్రసాద్, వెంకటసుధ దంపతులు వ్యవహరించారు.
- కోదండరామపురంలోని మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని రూ.30 లక్షల కరెన్సీతో అలంకరించారు. ఉభయకర్తలుగా పెసల జగదీష్, లక్ష్మి దంపతులు, వెంకటసురేష్‌బాబు, పార్వతి, ముచ్చర్ల సుబ్బరాయుడు, లత దంపతులు వ్యవహరించారు.
- సుజాతమ్మ కాలనీలోని అష్టలక్ష్మి మందిరంలో అమ్మవారు ధనలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా యానాదయ్య, విజయమ్మ, సుబ్బారెడ్డి, సుప్రజ, సుబ్బారెడ్డి, లక్ష్మీదేవి దంపతులు వ్యవహరించారు. సంగీత సేవను గాయకుడు గుండాల గురవయ్య శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.
- విరాట్‌నగర్‌లోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో అమ్మవారు లలితామహేశ్వరిదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా సుమన్ ఆచారి, నాగమణి, శానంపూడి సుబ్బన ఆచారి, సుజాత, గంగిశెట్టి గురుబ్రహ్మం, లక్ష్మీరజని, ఏకాబత్తిన చైతన్య ఆచారి, లక్ష్మి దంపతులు వ్యవహరించారు.
- నవాబుపేటలోని కామిశెట్టి వారి మహాలక్ష్మి దేవస్థానంలో అమ్మవారు గాయత్రిదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా నాగెళ్ల వినోద్‌కుమార్, తరంగిణి దంపతులు, సుశీలమ్మ వ్యవహరించారు.
- బాలాజీనగర్‌లోని సీతారామస్వామి మందిరంలో అమ్మవారు పార్వతీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా వాయుగుండ్ల వేణుగోపాల్, ప్రసన్న, కిరణ్‌కుమార్, లక్ష్మీసుప్రియ దంపతులు వ్యవహరించారు.
- వేదాయపాళెంలోని అయ్యప్ప దేవస్థాన ప్రాంగణంలో గల మహాలక్ష్మి, గోదా సమేత గురువాయూర్ మహావిష్ణు దేవస్థానంలో అమ్మవారు అన్నపూర్ణగా దర్శనమిచ్చారు.
- మహాత్మాగాంధీనగర్‌లోని కృష్ణ మందిర ప్రాంగణంలో గల వైభవలక్ష్మి ఆలయంలో అమ్మవారు ధైరలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా తిక్కవరపు శ్రీనివాసులురెడ్డి, స్రవంతి దంపతులు, వసుంధర వ్యవహరించారు.
- కంసాలివీధిలోని భ్రమరాంబ సమేత హరిహరనాథస్వామి దేవస్థానంలో అమ్మవారు గజలక్ష్మిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కారంశెట్టి కిరణ్‌కుమార్, లలితారాణి దంపతులు వ్యవహరించారు.

నెల్లూరు రూరల్: నరసింహకొండపై వెలసిన వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదిలక్ష్మి అమ్మవారు సంతానలక్ష్మిగా దర్శనమిచ్చారు. అమ్మవారి సన్నిధిలో పుణ్యాహవచనం, కుంభారాధన, పూర్ణాహుతి, సూక్త హోమం తదితరాలను నిర్వహించారు. ఉభయకర్తలుగా ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, ఈఓ గిరికృష్ణ పర్యవేక్షించారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో స్వామివారు మోహినీ అవతారంలో కొలువై చంద్రప్రభ వాహనంపై విహరించారు. ఉభయకర్తలుగా కోదండరామయ్య, ఇందిర దంపతులు వ్యవహరించారు. ఆలయ ప్రధానార్చకుడు సాయిభరద్వాజ, ఆలయ చైర్మన్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- గోవింద నామస్మరణ, కోలాటం, మంగళవాయిద్యాల నడుమ వెంకటేశ్వరస్వామికి గరుడసేవను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉభయకర్తలుగా జనార్దన్‌రెడ్డి, ఉమామహేశ్వరి, ఏడుకొండలు, సరస్వతి దంపతులు వ్యవహరించారు.
- గాంధీ గిరిజన కాలనీలోని మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు సరస్వతీదేవిగా దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా బాగి వెంకటరమణ, ప్రియాంక దంపతులు వ్యవహరించారు. అర్చకులు శేషయ్య, ఉర్షిత, చిన వెంకటయ్య, కామేశ్వరమ్మ, వెంకటరవి తదితరులు పాల్గొన్నారు.


సీతారామస్వామి మందిరంలో..


మూలస్థానేశ్వరాలయంలో..


గురువాయూర్ మహావిష్ణు ఆలయంలో..

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

నెల్లూరు(బారకాసు): ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని కమిషనర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. ఆకుతోట, ఎన్సీటీకాలనీ, మైపాడు రోడ్డులోని పాత చెక్‌పోస్ట్, చాకలివీధి ప్రాంతాల్లోని పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో గురువారం నిర్వహించిన వైద్య శిబిరాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు వైద్యాధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. అదనపు కమిషనర్ శర్మద, ఎంహెచ్ఓ వెంకటరమణ, యూఎఫ్‌డబ్ల్యూఓ డాక్టర్ జిజియాబాయి, టీపీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్: జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ మలోల పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పెనుబర్తిలో నిర్వహించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి.. రోగులకు అందిస్తున్న వైద్యసేవలను ఆరాతీశారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఎంపీపీ విజయ్‌కుమార్, రూరల్ ఇన్‌చార్జి ఎంపీడీఓ శైలేంద్ర కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ మండలాధ్యక్షుడు పుచ్చలపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, వైద్యుడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వికాస్ మర్మత్

మంత్రిని కలిసిన సీఎండీ

నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో ఎస్పీడీసీఎల్ సీఎండీ సంతోషరావు మర్యాదపూర్వరంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్లు గురవయ్య, ధర్మజ్ఞాని, జిల్లా సర్కిల్ ఎస్‌ఈ విజయన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు సోమశేఖర్‌రెడ్డి, జయకృష్ణారెడ్డి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



రైతులను ఆదుకోవాలి

నెల్లూరు(బారకాసు): రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ జాతీయ కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి కోరారు. మినీబైపాస్ రోడ్డులోని పార్టీ జిల్లా కార్యాలయంలో పలువురు నేతలతో కలిసి విలేకరులతో గురువారం ఆయన మాట్లాడారు. నేతలు మిడతల రమేష్, రాధాకృష్ణ, యశ్వంత్‌సింగ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నేతలు

ఆక్రమణలను తొలగించాలంటూ ఆందోళన

నెల్లూరు రూరల్: అయ్యప్పగుడి సమీపంలోని ఫ్లయ్‌ఓవర్ పక్కన గల సర్వీస్ రోడ్డు ఆక్రమణలపై ఆందోళనను స్థానికులు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 26వ డివిజన్ అధ్యక్షుడు మల్లిబోయిన వెంకయ్యయాదవ్ మాట్లాడారు. ఫ్లయ్‌ఓవర్ నిర్మాణ సమయంలో సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేశారని, అయితే ఇటీవలి కాలంలో రోడ్డును ఆక్రమించి పక్కా నిర్మాణాలను చేపట్టారని ఆరోపించారు. దీంతో సర్వీస్ రోడ్డు రూపురేఖలే మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఉడ్‌కాంప్లెక్స్, డ్రైవర్స్ కాలనీ తదితర ప్రాంతాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.



మర్యాదపూర్వకంగా..

నెల్లూరు (టౌన్): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని తాడేపల్లిలోని కార్యాలయంలో వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌టీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నారాయణరాజు, ప్రధాన కార్యదర్శి మునీర్‌జాన్, గౌరవాధ్యక్షుడు రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి



నెల్లూరు(వీఆర్సీసెంటర్): రాష్ట్రంలోని ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ నారాయణ పేర్కొన్నారు. నగరంలోని ముదిరాజ్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ముదిరాజ్‌ల రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా వినతిపత్రాలను పలువురు అందజేశారు. నేతలు మొగరాల సురేష్, రాజు, ఏడుకొండలు, గురుస్వామి, సాంబశివరావు, రమేష్, శివాజీ, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ నేతల దీక్ష



నెల్లూరు (టౌన్): పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ నగరంలోని యూటీఎఫ్ కార్యాలయంలో నిరవధిక దీక్షలను నేతలు గురువారం చేపట్టారు. శిబిరాన్ని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాబురెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శి నవకోటేశ్వరరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి శేషు, చలపతిశర్మ, కోశాధికారి మురళీధర్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడు అచ్చయ్య, కార్యదర్శులు ఖాజావలీ, నాగిరెడ్డి, దయాకర్, బాలరాగయ్య, సీపీఎస్ నేతలు సుబ్రహ్మణ్యం, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యల పరిష్కారానికి కృషి



నెల్లూరు(బారకాసు): నగరంలోని డ్రెయిన్లు, కాలువల్లో పూడికతీతతో పాటు మురుగు పారుదలకు చర్యలు చేపట్టాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కలెక్టర్ కార్యాలయం, ఆచారి వీధి, గాంధీబొమ్మ, కొత్తహాల్ సెంటర్, నాలుగు కాళ్ల మండపం తదితర ప్రాంతాల్లో గురువారం పర్యటించిన అనంతరం ఆయన మాట్లాడారు. తడి, పొడి చెత్తను వాహనాల ద్వారా మాత్రమే సేకరించాలని సూచించారు. కాలువల పూడికతీత సిల్టును ఎప్పటికప్పుడు తొలగించి.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. కార్పొరేటర్ వేలూరు మహేష్, ఎంహెచ్ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి పంచలోహ విగ్రహానికి బంగారు స్వీకరణ

నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి దేవస్థానంలో రాజరాజేశ్వరీదేవి పంచలోహ ఉత్సవ విగ్రహం కోసం భక్తులను భాగస్వామ్యం చేశామని ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. పంచలోహ విగ్రహం కోసం భక్తుల నుంచి బంగారాన్ని సేకరించి.. కరిగించి.. పోతపోసే కార్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. కరుగుడు బట్టీలో పోతపోసే సమయం గడిచిన అనంతరం పలువురు భక్తులు 173 గ్రాముల బంగారం, 400 గ్రాముల వెండిని అధికారుల సమక్షంలో అందజేశారని వివరించారు. వీటిని సైతం అమ్మవారి ఉత్సవమూర్తికి వినియోగించనున్నామని ఈఓ వెల్లడించారు. రాజరాజేశ్వరి అమ్మవారి సేవా సమితి అధ్యక్షుడు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ రత్నం జయరామ్, దేవదాయ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ఆరోగ్య బృందం పర్యటన

నెల్లూరు రూరల్: కేంద్ర ఆరోగ్య సేవలపై సౌత్‌మోపూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వెల్లంటిలో కేంద్ర ఆరోగ్య బృందం గురువారం పర్యటించింది. కేంద్రం అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలను వివరించారు. వైద్యసేవలను స్థానికులకు నోడల్ అధికారులు రాజయ్య, సుధాకర్‌రావు తెలియజేశారు. సభ్యులు సుమలత, ప్రణీత, దీపిక, శామ్యూల్, వీరాస్వామి, పరమేష్, మమత, పీహెచ్‌సీ వైద్యులు రవీంద్రనాథ్ రెడ్డి, కవిత తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చాలో గిరికుమార్‌కు స్థానం

నెల్లూరు(బారకాసు): బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గిరికుమార్‌గౌడ్‌కు స్థానం లభించింది. ఈ మేరకు మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గోపీ శ్రీనివాస్ ఉత్తర్వులను గురువారం జారీ చేశారు.

